క్లుప్తంగా

గ్రామ అభివృద్ధికి కృషి
తహసీల్దార్ ఆనంద్‌రావు


పనులు ప్రారంభిస్తున్న ఆనంద్‌రావు

పరిగి: గ్రామ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ ఆనంద్‌రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఖుదావన్‌పూర్ గ్రామంలో రూ. 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువత అందరు కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో బాగస్థులు కావాలన్నారు. గ్రామ అభివృద్ధికి తను ఎల్లప్పుడు ముందుంటానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ఆరోగ్యం


మాట్లాడుతున్న భీంరెడ్డి

కుల్కచర్ల: క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండలం కుస్మసముద్రం గ్రామంలో వాలీబాల్ టోర్నీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడల్లో గెలిచిన వారికి భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, బాబు, ఎల్లయ్య, భీమయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

గణితంలో ఉత్తమ ప్రతిభకు అవార్డులు


అవార్డు అందుకున్న విద్యార్థులు

దుద్యాల్: మండల పరిధిలోని చిలుముల మైల్వార్ ఎంపీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గణితంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు అవార్డు అందజేశారు. గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీవాణి మాట్లాడుతూ బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి గణిత మేళాలో ఆరోతరగతి విద్యార్థులు వల్లభ, అరవింద్‌లు వృత్తాలకు సంబంధించిన పరికరాలను తయారు చేసి గణిత మేళాలో ప్రదర్శించారు. నాలుగోతరగతి చదువుతున్న యాస్మీన్ బేగం స్థాన విలువలు, అంకెల స్థానాలు అనే అంశానికి చెందిన పరికరాలు తయారు చేసి ప్రదర్శించారన్నారు. ఆయా విద్యార్థులు తయారు చేసిన పరికరాలపై ఎంఈవో, ఇరత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వాటి గురించి క్లుప్తంగా వివరణ అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ వివరణ ఇచ్చిన విద్యార్థులను గుర్తించి ఉత్తమ వివరణ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మందకృష్ణకు మద్దతునిద్దాం


నియామకపత్రం అందజేస్తున్న విజయ్‌కుమార్

బొంరాస్‌పేట: మాదిగ కులస్తులందరూ సంఘటితమై మందకృష్ణకు మద్దతునివ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలో నాందార్‌పూర్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నూతన గ్రామ కమిటీ ఏర్పాటునకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం జాతీయ స్థాయిలో పోరాడుతున్నారని, గ్రామ స్థాయి నుంచి సంఘటితమై సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామ అధ్యక్షుడిగా సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా సురేశ్, కార్యదర్శిగా రవి, సహాయ కార్యదర్శిగా మహేందర్, కోశాధికారిగా నర్సింలు, సలహాదారులుగా జోగు రాములు, చెవుల శాంతయ్య, బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమాల్లో మండల కోకన్వీనర్ గోవర్ధన్, ప్రశాంత్, చిన్నకాశప్ప, శివరాజు, శివరాజు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కలేనా?

- హుస్సేన్ నాయక్‌తండాను పంచాయతీ చేయాలని వేడుకోలు
- బుద్లాపూర్‌లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన
- ఎమ్మెల్యే, అధికారులకు వినతి పత్రాల అందజేత
- నేటికి స్పందించని అధికార యంత్రాంగం

దోమ: పరిపాలన సౌలభ్యం, తండాలకు ప్రాధాన్యం కల్పించాలన్నా లక్ష్యంతో గత ప్రభుత్వాలు తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. కానీ కొన్ని తండాలను నేటికి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయకపోవడంతో అభివృద్ధికి తండాలు దూరమయ్యాయి. పలు మార్లు అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదు.

తెరపైకి మరో తండా

దోమ మండలంలో ఇప్పటివరకు మొత్తం 36 గ్రామ పంచాయతీలు ఉండగా మరో నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. మండలంలోని బుద్లాపూర్ గ్రామ పంచాయతీకి హుస్సేన్‌నాయక్‌తండా, చంద్యానాయక్‌తండా, రాములు నాయక్‌తండా, దేవ్యనాయక్‌తండాలతో అప్పట్లో గత ప్రభుత్వం నూతన పంచాయతీగా మార్చింది. ఈ క్రమంలో ఆగ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 1400 మంది ఓటర్లు ఉండగా పాలన సౌలభ్యంలో అనేక ఇబ్బందులు వస్తున్నాయని తండా వాసులు వాపోతున్నారు. తండాల్లో చెత్త సేకరణ, మంచి నీటి సౌకర్యం, అండర్‌డ్రైనేజీ వ్యవస్థతో పాటు వివిధ రకాల వసతుల కల్పనలు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


హుస్సేన్‌నాయక్‌తండా వ్యూ

దీంతో తాము చేసేదేమి లేక తమ తండాలను మరో గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేస్తూ వేడుకుంటున్నారు.

నూతన గ్రామ పంచాయతీ మేలు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుద్లాపూర్ గ్రామ పంచాయతీలోని హుస్సేన్ నాయక్‌తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తే తండా వాసులకు ఎంతో సౌకర్యంగా ఉంటుదంటున్నారు. ఈ తండా పరిధిలో చంద్యానాయక్‌తండా, రాములు నాయక్‌తండా, దేవ్యనాయక్‌తండా కలుపుకొని దాదాపు 700 మంది ఓటర్లు ఉంటారని చెబుతున్నారు. 2018లో తమ తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని గ్రామంలో వాల్ పోస్టర్లను విడుదల చేసి నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆ తరువాత దోమ మండలంలోని అప్పటి ఎంపీడీఓకు సైతం వినతి పత్రం అందజేశారని చెబుతున్నారు. కానీ ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. ఇటీవలి కాలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు, దోమ మండలంలో శంకుస్థాపన చేయడానికి హాజరైన ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డికి సైతం వినతి పత్రం అందజేశామన్నారు. వారు కూడా ఇప్పటి వరకు ఎలాంటి హామీ గానీ, నిర్ణయం గానీ తీసుకోలేదన్నారు.


అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న తండా వాసులు (ఫైల్)

దీంతో నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు తమకు కలగానే మిగిలిపోయేలా ఉందని వాపోతున్నారు. ఈ విషయంలో ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు తమ ఇబ్బందులను గమనించి పాలన సౌలభ్యం కోసం నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పాలన సౌలభ్యం కోసం



హుస్సేన్ నాయక్‌తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తే పాలన సౌలభ్యం మెరుగ్గా ఉంటుంది. బుద్లాపూర్ గ్రామ పంచాయతీలో తమ తండాలు ఉండడంతో పాలన పరంగా ఇబ్బందులు పడుతున్నాం. చెత్త సేకరణ, పారిశుద్ధ్య, మంచి నీటి సౌకర్యం, అండర్‌డ్రైనేజీ వ్యవస్థతో పాటు వివిధ రకాల వసతులు సక్రమంగా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు గమనించి తమ తండాను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి.

– మరోనిబాయి, మాజీ సర్పంచ్ బుద్లాపూర్

పట్టించుకోని అధికారులు



హుస్సేన్ నాయక్ తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని పలు మార్లు అధికారులకు విన్నవించినా ఎలాంటి ఫలితం లేదు. బుద్లాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సుమారు 1400 మంది ఓటర్లు ఉండగా, తమకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. తమ తండాను నూతన జీపీగా ఏర్పాటు చేస్తే సుమారు 700 మంది ఓటర్లు ఉంటారు. ఈ విషయంపై ఇటీవలే అడిషనల్ కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందించాం. స్థానిక సంస్థల ఎన్నికల వరకు నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుంది.

– రాజశేఖర్, హుస్సేన్‌నాయక్‌తండా

నేడు వైకుంఠ ఏకాదశి

తాండూరు రూరల్: మండల పరిధిలోని అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్ శ్రీదేవి భూదేవి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి నిర్వహించనున్నారు. ఉదయం 4:50 నిమిషాల నుంచి భక్తులకు స్వామివారి ఉత్తరాది దర్శనం కల్పించనున్నారు. శనివారం ముక్కోటి ద్వాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ధర్మకర్తలు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

అనంతగిరి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులరమేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో అమెచూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వికారాబాద్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్, సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీలను ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ప్రశాంతతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. మొదటి బహుమతి రూ.10వేలు, రన్నర్‌కు రూ.5వేల అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ కిషన్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ వైస్‌చైర్మన్ రమేష్‌కుమార్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు రత్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, మాలె లక్ష్మణ్ గుప్తా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆనంద్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

ఎంపీడీఓ మహేశ్‌బాబు

దోమ: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ మహేశ్‌బాబు పేర్కొన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని అంబేడ్కర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలతో పాటు మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పలువురు విద్యార్థులు విద్యలో వెనుకబడి ఉన్నారన్నారు. వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠాలు బోధించాలన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌లో..

ప్రతీ అంగన్వాడీ సెంటర్‌లో నాణ్యతతో కూడిన సరుకులను అందించడమే కాకుండా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.


పాఠ్యాంశాలపై వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు

దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యం


దుద్యాల్: ముగ్గు వేస్తున్న మహిళలు

దుద్యాల్: ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయొచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. హస్నాబాద్ గ్రామంలోని నేతాజీ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. వారు వేసిన ముగ్గులు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉన్నాయన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎస్ స్వప్న, రెండోవ జయమ్మ, మూడో బహుమతి కె నందిని అందుకున్నారు. గెలుపొందిన వారికి నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ మల్లేశ్ బహుమతులు ప్రదానం చేశారు. యాదవ్, హెచ్‌ఎం సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామానికి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగురంగుల ముగ్గులు

కొడంగల్ రూరల్‌లో..

కొడంగల్ రూరల్: సంక్రాంతి పురస్కరించుకొని మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు హెచ్‌ఎం క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య బహుమతులు ప్రదానం చేశారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: రాంనగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు శరత్ కృష్ణ మాట్లాడుతూ... ముగ్గుల పోటీల్లో చిన్నారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని, సీఆర్పీ కృష్ణ పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ


దుద్యాల్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు


బంట్వారం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అధికారులు, సంఘం నాయకులు

దుద్యాల్: టీపీయూఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో విజయరామారావు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్ మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ మండల అధ్యక్షుడు శంకరప్ప మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి తేజస్విని, కోశాధికారి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బంట్వారం: టీయూటీఎఫ్ క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలో ఆ సంఘ నాయకులు అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దేవ్యానాయక్ మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తమ సంఘం ఎళ్లప్పుడు ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు, ఎంపీఓ నాగరాజు, టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, ఉపాధ్యాయులు అంజిలయ్య, శేఖర్, సంధ్య, గణేష్, శర్మ, పరశురాం, విష్ణు పాల్గొన్నారు.

కుల్కచర్ల: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కృషిచేస్తుందని జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, ఉపాధ్యాయులు శరత్ కృష్ణ, అజ్మతుల్లా, వెంకటేశ్, శంకర్, రమేశ్ పాల్గొన్నారు.


కుల్కచర్ల: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

వంటశాల పరిశుభ్రంగా ఉండాలి

- ఎంపీడీఓ విజయలక్ష్మి
- హాస్టళ్లలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన అధికారులు

మోమిన్‌పేట: ప్రభుత్వ నిబంధనల ప్రకారం వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఎంఈఓ మల్లేశంతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బియ్యంలో పురుగులు ఉన్నట్లయితే వెంటనే వాపస్ చేయాలన్నారు. పురుగులు లేకుండా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు వడ్డించాలని ఆమె సూచించారు. ప్రతీరోజు మెను ప్రకారం పౌష్టికాహారం వడ్డించాలన్నారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, వార్డెన్ జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేయాలి

కుల్కచర్ల: ప్రతీరోజు విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టాలని కుల్కచర్ల ఎంపీడీఓ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. పది పరీక్షలు దగ్గరపడుతున్న సందర్భంగా కష్టపడి చదువుకోవాలన్నారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల కేజీబీవీ ప్రత్యేకాధికారి దేవి, చౌడాపూర్ కేజీబీవీ ప్రత్యేకాధికారి జ్యోతి, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


తాండూరు రూరల్: మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్

తాండూరు రూరల్: వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని తహసీల్దార్ కేతావత్ తారాసింగ్, ఎంపీడీఓ విశ్వప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని ఎస్టీ వసతి గృహాన్ని వారు తనిఖీ చేశారు. హాస్టల్లో సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

దోమ: మండల పరిధిలోని మల్లేపల్లి ప్రాథమిక పాఠశాలను విద్యాధికారి వెంకట్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతీ విద్యార్థికి ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు, టీఎల్‌ఎం, ఎఫ్‌ఎల్‌ఎన్‌లతో పాఠాలు బోధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

బీజేపీ కొత్త సారథులు

అనంతగిరి: బీజేపీ వికారాబాద్ పట్టణ అధ్యక్షురాలిగా యాస్కి శిరీషను నియమించారు. వికారాబాద్ పట్టణానికి చెందిన శిరీష గతంలో పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా, జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షురాలిగా పనిచేయడానికి అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. తనకు బాధ్యతలు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

మండల అధ్యక్షుడిగా శివరాజ్‌గౌడ్

వికారాబాద్ మండల అధ్యక్షుడిగా కామరెడ్డిగూడకు చెందిన శివరాజ్‌గౌడ్‌ను నియమించారు.

పట్టణ అధ్యక్షుడిగా బాలకృష్ణారెడ్డి

పరిగి: బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా న్యాయవాది బాలకృష్ణారెడ్డిని నియమిస్తూ జిల్లా కమిటీ గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా రెండోసారి పార్టీ అవకాశం ఇవ్వడం ఎంతో సంతోషిందగ్గ విషయమన్నారు. పార్టీని పట్టణంలో మరింత పటిష్టం చేస్తామన్నారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామన్నారు. పార్టీ కార్యకర్తలందరికి కలుపుకుంటూ వెళ్తు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసినందుకు తనకు అవకాశానికి పార్టీ పెద్దలు అందజేశారని పార్టీ అభ్యున్నతికి ఎల్లవేల కృషి చేస్తానన్నారు.అనంతరం పార్టీ నాయకులు పలువురు బాలకృష్ణారెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాముయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు నర్సింహులు, రాజు, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


బాలకృష్ణారెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మోమిన్‌పేట: బీజేపీ పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో గోంగులూరి అశిరెడ్డిని మండల అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ రాష్ట్ర నాయకులు నమ్మకంతో అధ్యక్ష పదవిని అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కోట్‌పల్లి మండల అధ్యక్షుడిగా శివకుమార్

బంట్వారం: బీజేపీ కోట్‌పల్లి మండల అధ్యక్షుడిగా కందూరి శివకుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానన్నారు. జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీలో కష్టపడే వారికే పదవులు

కుల్కచర్ల: అవకాశవాద రాజకీయాలకు దూరంగా ఉండే ఏకైక పార్టీ బీజేపీయేనని చౌడాపూర్ మాజీ మండల అధ్యక్షుడు బందయ్య అన్నారు. చౌడాపూర్ బీజేపీ మండల అధ్యక్షుడిగా శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రామాంజనేయులు, జనార్దన్, మాసయ్య, వెంకటేశం, నర్సింలు, బాల్‌రాజ్, బ్రహ్మం, రమేశ్, మోహన్, చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల, పట్టణ అధ్యక్షుల నియామకం


మల్లేశం

పట్టణ అధ్యక్షుడిగా మల్లేశం నియామకం

తాండూరు టౌన్: బీజేపీ తాండూరు పట్టణ అధ్యక్షుడిగా నాగారం మల్లేశం నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో వరుసగా రెండోసారి తాండూరు పట్టణ అధ్యక్షుడిగా పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మండల అధ్యక్షుడిగా రుక్మాపూర్ వీరేశం

తాండూరు రూరల్: పెద్దేముల్ మండల నూతన అధ్యక్షుడిగా వీరేశంను నియామించారు. ఈ మేరకు పార్టీ జిల్లా రిటర్నింగ్ అధికారి శేఖర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన వీరేశం బీజేపీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

మండల అధ్యక్షుడిగా రాఘవేందర్

పూడూరు: పూడూరు మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్కేపల్లికి చెందిన రాఘవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. అనంతరం సెన్సార్‌బోర్డు మెంబర్ మల్లేశ్‌పటేల్ పూలమాల వేసి సన్మానించారు.

కుల్కచర్ల మండల అధ్యక్షుడిగా వెంకటయ్య

కుల్కచర్ల: కుల్కచర్ల బీజేపీ మండల పార్టీ అధ్యక్షులుగా గుడాల వెంకటయ్య నియమితులైయ్యారు. గురువారం జిల్లా పరిధిలోని ఆయా మండలాలకు నూతన మండల పార్టీ అధ్యక్షులను ప్రకటించగా కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులుగా కుల్కచర్ల గ్రామానికి చెందిన గుడాల వెంకటయ్య నియమితులైయ్యారు.

సంక్షిప్త వార్తలు

◆ జీవన ఎరువులతో అధికదిగుబడి

నవాబుపేట: జీవన ఎరువులను భూమిలో చల్లటం వల్ల పంటలకు ఎంతో మేలు కలుగుతుందని మండల వ్యవసాధికారి ఎం జ్యోతి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతులకు 50శాతం సబ్సిడీపై జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద జీవన ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జీవన ఎరువులను పశువుల ఎరువుల్లో కలిపి భూమిలో చల్లాలన్నారు. దీంతో పంటలకు ఎరువులు నేరుగా అంది పంట దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిల్, మల్లేశం, రమాదేవి, పవన్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

◆ ఉచిత కంప్యూటర్ శిక్షణ

బొంరాస్‌పేట: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా యువతలో సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు యుతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు బొంరాస్‌పేట టీ-సేవా ప్రొప్రైటర్ రియాజ్ తెలిపారు. 14 నుంచి 29 సంవత్సరాల వయస్సున్న యువతీ యువకులు అర్హులన్నారు. నేటి నుంచి ఈనెల 20వరకు తమ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఐదు రోజులపాటు జరిగే కంప్యూటర్ శిక్షణలో బనోజాబ్‌రెడ్స్, ఫైనాన్సియల్ లిట్రసీ, డిజిటల్ ప్రొడక్టివిటీపై ఉంటుందన్నారు. శిక్షణ పత్రాలు ఈనెల 26న అందజేస్తామన్నారు. ఆధార్, ఈమెల్‌ఐడీ, ధృవపత్రాలను 20వరకు అందజేశారు. వివరాలకు 9493081607కు సంప్రదించాలన్నారు.

◆ పేదలను ఆదుకోవడమే కేఎస్‌ఆర్ ట్రస్ట్ లక్ష్యం

దోమ: పేదలను ఆదుకోవడమే కేఎస్‌ఆర్ ట్రస్ట్ లక్ష్యమని చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో బోయిన శ్రీనివాస్ గుండె పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన ట్రస్ట్ సభ్యులతో వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.20వేల సాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు యాదయ్య, గోవర్దన్, నర్సింహులు, వెంకట్రాములు, నారాయణ, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.